

ధ్వంసమైన విద్యుత్ బోర్డు



పాఠశాల వరండాలో మద్యం సీసాలు

## బడి గేటు తాళం పగలగొట్టి

కుంటాల, అక్టోబర్ 14 : కుంటాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయి. పాఠశాలకు దసరా సెలవులు ఉండడంతో దుండగులు గేటు తాళం పగల గొట్టి పాఠశాల ఆవరణలో మద్యం తాగినట్టు వదిలి వేసిన ఖాళీ సీసాలు గ్లాసులను చూస్తే తెలుస్తోంది. పాఠశాల వరండాలో ఉన్న ఎలక్ట్రికల్ పరికరాలు ధ్వంసం చేశారు. ఇదే పాఠశాల ఆవరణలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడా ఉంది. కళాశాల గోడలపై కూడా పిచ్చి రాతలు రాశారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఈవో ముత్యం ఇటీవల పాఠశాలలో సందర్శించి జరిగిన విధ్వంసం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. విద్య నేర్చుకునే ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే వివేక్ వ్యాఖ్యలు సరికావు

ఎదులాపురం, అక్టోబర్ 14 : చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎస్సీ వర్గీకరణపై, సుప్రీం కోర్టు తీర్పుపై ఆరోపణలు చేస్తూ మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల13వ తేదీన మావలలో ఏర్పాటు చేసిన మాలల ఆత్మీయ సమ్మేళనంలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటే సహించోమని స్పష్టం చేశారు. 70 సంవత్సరాల నుంచి మాదిగ ఉప కులాల విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాల్లో రావాల్సిన హక్కులు అవకాశాలను కొల్లగొట్టి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఈ విషయంలో వివేక వెంకటస్వామి వ్యాఖ్యల వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం స్పష్టంగా ఉన్నట్టు కనబడుతుందన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్

మాలలు ఒత్తిడికి తలొగ్గి తన సీఎం పదవి పోతుందనే భయంతో వర్గీకరణపై నిర్లక్ష్యం చేస్తూ కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న రేవంత్ రెడ్డి వైఖరి నిరసిస్తూ ఈ నెల 16న నిజామాబాద్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సులో మందకృష్ణ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారన్నారు. రేవంత్ రెడ్డికి ఎస్సీ వర్గీకరణ మీద చిత్తశుద్ధి ఉంటే తక్షణమే తన అధికార పార్టీలో ఉన్న వివేక్ వెంకట స్వామిని తక్షణమే పార్టీ నుంచి బహిష్కరించాలని ఎమ్మార్పీఎస్ తరపున డిమాండ్ చేస్తూ హెచ్చరిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకణను వెంటనే చేపట్టాలని కోరారు. సమావేశంలో బేడ బుడగ జంగాల జిల్లా ప్రతినిధి పేర్ల గంగన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా నవీన్, ఉపాధ్యక్షుడు గైక్వాడ్ సూర్యకాంత్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంగన్న, రాజు, శంకర్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

















